# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 25 అక్టోబర్ 2023







**అధునాతన అగ్నిమాపక వాహనం ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మేయర్**



## మహల్ సీహెచ్‌సీలో

# అరకొర వైద్య సేవలు

**పరికరాలు లేకుంటే వైద్యమెలా అందించాలంటున్న వైద్యాధికారులు**



**కలికిరి, అక్టోబరు 24, ప్రభాతవార్త:**

కలికిరి మండలం మహల్ సీహెచ్‌సీలో రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని పలువురు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రూ.4కోట్లు నిధులు మంజూరు చేయించి సీహెచ్‌సీ భవనం నిర్మాణాలు పూర్తి చేయించారు. గత తెదేపా ప్రభుత్వం మహల్ సీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రస్తుత వైకాపా ప్రభుత్వం సీహెచ్‌సీలో పూర్తి స్థాయిలో వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని నియమించింది. కానీ ఆసుపత్రిలో వైద్యాధికారులు రోగులకు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో పరికరాలు ఏర్పాటు చేయలేదు. దీంతో సీహెచ్‌సీకి వచ్చే రోగులకు వైద్య సేవలు అందడం లేదు. దీన్ని ఆసరాగా తీసుకొన కొందరు వైద్యులు జాబ్ చార్ట్ పాటించకుండా ప్రతి రోజు విధులకు హాజరు కాకుండా గైర్హాజరవుతూ వచ్చారు. ఈ విషయంపై జిల్లా స్థాయి, విజిలెన్స్ అధికారులు సీహెచ్‌సీని తనిఖీ చేయ డంతో వవైద్యాధికారులు విధులకు రావడం ఓ కొలిక్కి వచ్చింది. కానీ ప్రభాతవార్త మహల్ సీహెచ్‌సీలో వైద్య సేవలపై ఆరా తీసి వైద్యాధికారులను కొందరిని పలకరించగా ఆ సీహెచ్‌సీలో తమ విధులకు సంబంధించి పరికరాలు లేవని ప్రతినిత్యం వచ్చి రోగులకు ఏ రకంగా వైద్యసేవలు చేయాలని వైద్యాధికా రులు వితం డంగా ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమాధానాలిచ్చారు. సీహెచ్‌సీలో కంటి వైద్య నిపుణులు ఈఎన్‌టీ వైద్యులు, ఎముకలకు సంబం ధించిన వైద్యులు, జనరల్ పిజిషియన్, గైనకాలజిస్ట్ పలువురు వైద్యులను ప్రభుత్వం నియమించింది. సీహెచ్‌సీలో కనీసం ఆపరేషన్ థియేటరే లేదని ఏ విధంగా ప్రసవాలు చేయాలని వైద్యాధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మహల్ సీహెచ్‌సీలో పూర్తి స్థాయిలో పరికరాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్**






**- 10 రోజుల్లో వెయ్యి బైకులు సీజ్**
**- ట్రిపుల్ రైడింగ్, డ్రంక్‌అండ్ డ్రైవ్. ర్యాష్ డ్రైవింగ్‌కు చెక్**
**- మొదటి సారి కౌన్సెలింగ్‌తో సరి..**
**- మరలా దొరికితే కఠిన చర్యలు**
**- తల్లిదండ్రులకు సైతం కౌన్సెలింగ్**

**కడప క్రైం, అక్టోబరు 24, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వినూత్న సందేశాత్మక కార్యక్రమూనికి జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శ్రీకారం చుట్టారు. తల్లిదండ్రులు నిబంధనలకు విరుద్ధం గా మైనర్ అయిన పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి భవిష్యత్తును ప్రమాదాల్లోకి నెట్టవద్దని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరిత్యా నేర మని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఇటీవల నగరంలో తన పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రవ్‌లో పట్టుబడిన 1004 వాహనాలు నడిపిన వారికి భారీ ఎత్తున కౌన్సెలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పగించి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. పట్టుబడిన వాహనాల్లో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ స్వయంగా బుల్లెట్ వాహనంలో తనిఖీలో పాల్గొని 254 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మరో సారి పట్టుబడితే తల్లిదండ్రులపై కూడా కేసు నమోటు చేసి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అజాగ్రత్త, నిర్లక్ష్యం తగదన్నారు. తెలిసీ తెలియని వయసులోని పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా వారి పిల్లల ప్రాణాలతో పాటు రోడ్డుపై వెళ్లే వవారికి కూడా ప్రాణాపాయం కలుగుతుందని ఎస్పీ తెలిపారు. పిల్లలు తల్లిదండ్రులపై ఒత్తిడి చేయకూడదని తల్లిదండ్రుల పరిస్థితి అర్థం చేసు కోవాలన్నారు. మంచి సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామ న్నారు. ప్రమాదాలు జరగకుండా సమాజానికి మంచి జరిగేలా కార్యక్రమం చేపట్టా మన్నారు. పరివర్తన కోసం పిల్లలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని ఒక అన్నయ్య లా మీ మేలు కోసం చెబుతున్నానని మరోసారి తప్పుచేయకుండా ఉండాలని సూచించారు. ప్రస్తుతం పట్టుబడిన వాహనాల నంబర్లు నమోదు చేసుకున్నామని మళ్లీ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవన్నారు. కడప నగరంలోని అన్ని కూడళ్లల్లో నిఘా ఉంటుం దన్నారు. ముమ్మందు ఇలాగే పట్టుబడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతా మని తెలిపారు. ఒక సారి జైలుకు వెళ్తే ఉన్నత చదువులకు, విదేశాలకు వెళ్లేందుకు పాస్‌పోర్టులు రావని, ఉద్యోగాలు కూడా రావన్నారు. రోడ్డు ప్రమాదాల నియం త్రణకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నప్ప టికీ ప్రమాదాలు జరగడం బాధాకర మన్నారు. అతివేగంగా, ర్యాష్‌గా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తు లో పిల్లలు మేజర్లు అయిన తరువాత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా వాహనాలు కొనిచ్చినప్పుడు లైసెన్సుతో పాటు హెల్మెట్ దరించి వేగంగా వాహనాలు నడపరాదని ఎస్పీ తెలిపారు. రేపటి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో తల్లిదండ్రులే బాటలు వేయాలన్నారు. కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినా, చనిపోయినా ఆ కుటుంబం రోడ్డున పడుతుం దన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ సామాజిక బాధ్యతగా ప్రజలు గుర్తించి తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆకతాయిలకు కౌన్సెలింగ్ ఇచ్చా మని ఇకపై బుద్ధిగా ఉంటామని ఈ సందర్భంగా వారు చెప్పినట్లు ఎస్పీ తెలిపారు. కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించాలన్నారు. అదనపు ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ ప్రజలు పోలీసు సేవలు గుర్తించేలా ఉండాలన్నారు. వాహనాలు తనిఖీ చేసే టప్పుడు ఎదురు ప్రశ్నిస్తున్నారని వారిని సురక్షితంగా వెళ్లేలా చేయ డమే తమ లక్ష్యమన్నారు. రోడ్డు సేఫ్టీ అంబాసిడర్లుగా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు మాట్లాడుతూ పండగ సమయాల్లో అతివేగంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడొద్దని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్ మాట్లా డుతూ జిల్లా ఎస్పీ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టడం సంతోషకర మన్నారు. వెయ్యి వాహనాలు స్వాధీనం చేసుకొని వాటిలో కొన్ని యజమానులకు అందివ్వ డం జరిగిందన్నారు. కౌన్సెలింగ్ హాజరై తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ఎస్పీ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోష దాయకమని భవిష్యత్తులో తమ పిల్లలను ఇలాంటి వాటికి దూరంగా ఉంచి ఇతరులకు ఇబ్బంది కలగకుండా నడుచుకుంటామని తెలిపారు. శ్రీహరి డిగ్రీ కాలేజీకి చెందిన గాయత్రి మరో ఇద్దరు విద్యార్థులు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కత్తులతో దాడి.. ముగ్గురికి గాయాలు





**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 24, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం మోరీల వద్ద వేంపల్లె గ్రామానికి చెందిన పవన్‌కల్యాణ్, వెంకటేష్, నాగేంద్ర అనే యువకులపై కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే వేంపల్లెకు చెందిన వీరు ప్రొద్దుటూరు పట్టణంలో దసరా సందర్భంగా వారి బంధువుల ఇంటికి వచ్చారు. ఆటోలో వెళ్తున్న వీరి ఆటోకు ద్విచక్ర వాహనాల్లో వచ్చిన వారు తగిలించడంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అప్పటికే కత్తులతో ఉన్న వారు వీరిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. దాడి చేసిన నిందితులు పారిపోతుండగా స్థానికులు పట్టుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు





**రాజంపేట అర్బన్, అక్టోబరు 24 ప్రభాతవార్త**

నవరాత్రి ఉత్సవాలు రాజంపేటలో అంగరంగవైభవంగా జరిగాయి. దసరా పండుగ సందర్భంగా రాజంపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ముగింపు ఉత్సవాలు హైలెట్‌గా నిలిచాయి. మంగళవారం రాత్రి పాతబస్టాండు కూడలిలో జరిగిన బాణాసంచ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. కల్లు మిరుమిట్లుగొలిపేలా ఆకాశంలో హరివిల్లు అన్నట్లుగా ఆకాశానికి విద్యుద్దీ పాలంకరణ చేసినట్లుగా రంగు రంగుల బాణాసంచ పేల్చిన సందర్భంగా చుక్కల్లో కలిశాయి. బాణాసంచ కాలుస్తున్న సందర్భంగా భక్తులు హర్షద్వానాలు చేశారు. ఒకవైపు నాగుపాము బుసలు కొట్టినట్లుగా టపాకాయాలు పేలడం, చెట్లు పురివిప్పి నాట్యం చేసినట్లు తారా జువ్వలు ఎగిసిపడినట్లు భక్తులను అలరించాయి. మరో వైపు రాజరాజేశ్వరిదేవిగా వాసవిమాత భక్తులకు దర్శనమిచ్చారు. చందన అలం కారంలో దసరా పండుగ సందర్భంగా అమ్మవారిని భక్తులు వేలాదిగా దర్శించు కున్నారు. మరోవైపు తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు సాధుకామాక్షమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కనకదుర్గ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తనయుడు క్రిష్ణచైతన్యా రెడ్డి, తెలుగుదేశం నాయకుడు గంటా నరహరి, మేడా విజయశేఖర్‌రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డిలు ఆలయాల్లో పూజల్లో పాల్గొన్నారు.

# దసరా అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**



**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ప్రజలంతా దసరాను విజయవంతంగా చేసుకోవాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు సుఖసంతోషాలతో దసరాను విజయవంతం చేసుకుని అన్ని కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాం క్షించారు. అనంతరం రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులును ఆయన తనయుడు కొరముట్ల రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుధాకర్‌రాజు, సిద్దయ్య, కరిముల్లా, మహేశ్వర్ రెడ్డి, భుజంగేశ్వర దేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి శమిపూజోత్సవం





**బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారివాలలో ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తి మహిళలు కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేపట్టారని అమ్మవారిశాల అధ్యక్షులు బన్నూరు క్రిష్ణమూర్తి యువజన సంఘం అధ్యక్షులు యాదాళ్ల వెంకటసుబ్బయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం కన్యకా పరమేశ్వరి అమ్మవారు నరసన్నపల్లె గ్రామం వద్ద ఉన్న జమ్మిచెట్టు దగ్గరకు అమ్మవారిని తీసుకెళ్లి అక్కడ పూజలు చేసి అనంతరం కమిటి సభ్యులను సన్మానించారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో కోలాటాలు, మేళతాలాలు, కాంతారా సినిమా తరహాలో నృత్యాలు చేస్తూ అమ్మవారిని ఊరేగిం చారు. అనంతరం రాత్రికి అమ్మవారి గ్రామోత్సవంలో భాగంగా అమ్మవారిని ప్రజలు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శిచుకోవడం భాగ్యమన్నారు.

## ఈతకు వెళ్లి ఇంటర్ విద్యార్థి మృతి

**పోరుమామిళ్ల, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

పోరుమామిళ్లలోని చెరువులో ఈతకు వెళ్లి విద్యార్థి మంగళవారం విద్యార్థి మృతి చెందాడు. వివరా లలో కెళితే తెనాలికి చెందిన వసంతరెడ్డి ఇంటర్మీడియట్ విద్య నభ్య సిస్తున్నాడు. దసరా పండుగ ను పురస్కరించుకుని స్నేహితులతో కలిసి పోరు మామిళ్ల మండలం తిరువెంగళాపురం గ్రామానికి వచ్చాడు. మంగళవారం సెలవు దినం కావడంతో ఈతకు వెళ్లి మృతి చెందినట్లు తెలిసింది.

# జగన్ రెడ్డి పాలన అంతం చేయాలి

**– సైకో పోవాలి కరపత్రాలు కాల్చివేత**

**– మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**




**రాయచోటి, అక్టోబరు 24, ప్రభాతవార్త**

రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలన అంతం కావాలని సైకో పోవాలి అనే కరపత్రాలు సోమవారం రాత్రి కాల్చి వేసి నిరసన తెలిపారు. రాయచోటి పట్టణం టౌన్ నగర్‌లోని తెదేపా కార్యాలయం ఎదుట తెదేపా శ్రేణులతో కలిసి పార్టీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని కలకంటోం దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వైసీపీ ప్రభుత్వం వచ్చే అవకాశం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలన్నీ గమనిస్తున్నారని రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కార్య క్రమంలో టీడీపీ కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వల్లి, రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, సత్యారెడ్డి, తెదేపా నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో దసరా సంబరాలు

కడప కార్పొరేషన్, అక్టోబరు 24 ప్రభాతవార్త



కడప శిల్పారామంలో దసరా పండగ సంబరాలు మిన్నంటాయి. చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. మిస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై పులివెందులకు చెందిన ఎస్.కె.డ్యాన్స్ అకాడమీ చిన్నారులు భక్తి పాటలు, పల్లె, జానపద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం అధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## ఎంపీ అవినాష్‌రెడ్డికి సన్మానం

కడప కార్పొరేషన్, అక్టోబరు 24, ప్రభాతవార్త:



బుడగ జంగాలను ఎస్సీల్లో కలిపేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల బేడ బుడగ జంగం నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డిని శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైకాపా నేత పస్తం అంజి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బేడ బుడగ జంగం వారికి మేలు చేస్తున్నారని కొనియాడారు. బేడా బుడగ జంగం కులాల వారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి ఏపీ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపింది. ఎస్సీ జాబితాలో చేర్చి కేంద్రానికి పంపిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బుడగ జంగం నాయకులు మోతే పెద్ద జమయ్య, కె.లక్షుమయ్య, డి.రాముడు, ఆంజనేయులు, సి.చిన్న వెంకటయ్య, పి.శ్రీను, సుంకయ్య, కృష్ణ, ఎం.హుసేన్, వెంకటయ్య పాల్గొన్నారు.

## దేశం చేస్తోంది రావణాసుర దహనం.. మనం చేద్దాం జగనాసుర దహనం..

– తెదేపా నాయకులు అమీర్‌బాబు



కడప వైద్యవిభాగం, అక్టోబరు 24, ప్రభాతవార్త

దేశం చేస్తోంది రావణాసుర దహనం.. మనం చేయాలి జగనాసుర దహన కార్యక్రమం అని తెదేపా రాష్ట్ర సీనియర్ మైనార్టీ నాయకులు, తెదేపా కడప నియోజకవర్గ మాజీ వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో పోవాలి, సైకిల్ రావాలని నినాదాలు చేస్తూ కరపత్రాలు దహనం చేశారు. అమీర్‌బాబు, ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డిలు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడును 45 రోజులుగా జైల్లో పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నాడని ఇటువంటి దుర్మార్గమైన ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరూ లేరని ధర్మాన్ని జయించి మచ్చలేని నేతగా నారా చంద్రబాబునాయుడు తొందరల్లో బయటకు వచ్చి ప్రజాక్షేత్రంలో జగన్ ప్రభుత్వ అరాచకాలను ఎండగడుగూ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసే రోజులు దగ్గరకు వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో తెదేపా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు షేక్ అబిద్, మాజీ వార్డు మెంబర్ జయరాంరెడ్డి, పాలకొండస్వామి మాజీ ఛైర్మన్ ఓబుల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ బాబా ఫకృద్దీన్, పల్లె సుధాకర్‌రెడ్డి, కడప నగర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్, రెడ్డి, కొండాయపల్లి నాగేంద్రనాయుడు, 6వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ల శివ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, మాజీ ఎంపీటీసీ కుమారుడు పుట్లంపల్లె మురళీమోహన్, 5వ డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, ఉక్కాయపల్లె రాజన్న యాదవ్ రవిశంకర్ యాదవ్, మాజజీ నీటి సంఘం అధ్యక్షులు అయ్యావారయ్య యాదవ్, బుడగ జంగం కాలనీ రాజు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవెల కుంట్ల శ్రీనివాసులు, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, మహిళా నాయకురాలు మాజజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి, బీదోళ్ల స్వర్ణలత, నిర్మల ఉమాదేవి 47వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, సి.కె.దిన్నె గంగమ్మ తల్లి మాజీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, బుడ్డాయపల్లె అబ్దుల్లా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీల దోపిడీ నియంత్రణలో రవాణాశాఖాధికారులు విఫలం



లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 24, ప్రభాతవార్త:

దసరా పండగ పేరుతో ప్రైవేటు ట్రావెల్స్ వారు వసూలు చేస్తున్న అధిక ఛార్జీల దోపిడీని అరికట్టడంలో రవాణాశాఖాధికారులు పూర్తి స్థాయిలో విఫలమయ్యారని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న ఆరోపించారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె గ్రామ పంచాయతీ జాంద్రపల్లెలో మాట్లాడుతూ ఏపీఎస్‌ఆర్టీసీ కంటే అదనంగా రెండింతలు ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా చేర్చి బహిరంగంగా టికెట్ ధరలు ప్రయాణికుల నుంచి దోపిడీ చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా రవాణా శాఖాధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. విజయవాడకు ఆర్టీసీ టికెట్ ధర రూ.721 ఉండగా ప్రైవేటు ట్రావెల్స్ రూ.1500 నుంచి రూ.1880 వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఇలా అన్ని ప్రాంతాలకు రెండింతలు టికెట్ వసూలు చేసి ప్రయాణికులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి నిలువు దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్లా నాయకులు స్వరూప్ తేజ, ఈశ్వరయ్య, చంద్రశేఖర్, అనిల్ పాల్గొన్నారు.

## రమేష్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మెహతాజ్ బేగం

రాయచోటి, అక్టోబరు 24, ప్రభాతవార్త:



రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డిని సోమ వారం విజయదశమి పండగ పురస్కరించుకొని తెతేపా రాజంపేట పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలను చైతన్య వంతులు చేసి తెదేపా ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు తెలపాలని ముఖ్యంగా మహిళలకు తెలపాలని మెహతాబ్ బేగంకు సూచించారు.

## తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం



రాయచోటి, అక్టోబరు 24, ప్రభాతవార్త:

వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం రామాపురం మండలం చిట్లూరు గ్రామం కొండవాండ్లపల్లెకు చెందిన ఊరగాయల విశ్వనాథరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి వీరభద్రస్వామి ఆలయంలో విజయదశమి రోజున భక్తులకు దాతగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వవీరభద్ర స్వామి ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో రమణారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ దశరథరాంరెడ్డి, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీ వెంకటరమణ, మాజీ రెప్కో ఛైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ఇంటర్ విద్యార్థి మృతి

పోరుమామిళ్ల, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

పోరుమామిళ్లలోని చెరువులో ఈతకు వెళ్లి విద్యార్థి మంగళవారం విద్యార్థి మృతి చెందాడు. వివరాలలోకెళితే తెనాలికి చెందిన వసంతరెడ్డి ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తు న్నాడు. దసరా పండుగను పురస్కరించుకుని స్నేహితులతో కలిసి పోరుమామిళ్ల మండ లం తిరువెంగళాపురం గ్రామానికి వచ్చాడు. మంగళవారం సెలవుదినం కావడంతో ఈతకు వెళ్లి మృతి చెందినట్లు తెలిసింది.

## పేకాట ఆడుతున్న 25 మంది అరెస్ట్

– రూ.14,66,600 నగదు స్వాధీనం

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 24, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం ద్వారకనానగర్‌లోని రామాలయం వద్ద మార్తాల ఇంద్రసేనారెడ్డి ఇంట్లో అక్రమ సంపాదన కోసం డబ్బులు పందెంగా పెట్టి చట్టవ్యతిరేకమైన మంగతాయి జూదం ఆడుతున్న 25 మందిని అరెస్టు చేసినట్లు ఏఎస్పీ ప్రేరణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమకు రాబడిన పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఇంద్రసేనారెడ్డి మరో 25 మందిని అరెస్టు చేయడం జరిగిం దన్నారు. వారి వద్ద నుంచి రూ.14,66,600 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచడం జరుగుతుందన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మంగంపేట పునరావాస గ్రామాల్లో రూ.వంద కోట్లతో పనులు



ఓబులవారిపల్లె, అక్టోబరు 24, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న నాలుగు గ్రామాలకు రూ.100 కోట్లు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఏపీఎండీసీ సంస్థ నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా వంద కోట్లుతో పాదర్శకంగా అభివృద్ధి పనులు జరుగుతాయో లేదో నని పలు విమర్శలు రేకెత్తుతున్నాయి. గ్రామాలను తరలించేందుకు నిధులు మంజూరు చేయరు కానీ ముందుగానే మౌలిక వసతులు పేరుతో తనకు అనుకూలమైన వారికి తమ వర్గం వారికే కొందరు అధికారులు, నాయకులు లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నా రన్న ఆరోపణలు మెండుగా ఉన్నాయి. పునరావాస గ్రామాలకు కేటాయించిన సొమ్మును మౌలిక వసతులకు ఖర్చు చేసి అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని పునరావాస గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా కొందరి స్వలాభాలకే కాంట్రాక్టర్లు ఇవ్వడం టెండర్లు పిలవకుండానే అంతా మా ఇష్టం అనే పద్ధతికి నిదర్శనంగా ఏపీఎండీసీ అధికారులు కోట్ల రూపాయల పనులు అప్పనంగా అప్పజెబుతూ కమీషన్ల పర్వం కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సంబంధిత అధికారులు చొరవ చూపి పనుల్లో జాప్యం లేకుంగా నాసిరకంగా లేకుండా పదర్శకంగా పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## వైకాపా పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

– మండల టీడీపీ కన్వీనర్ పాలగిరి సిద్ధ



ములకల చెరువు, అక్టోబరు 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మండల తెదేపా పాలగిరి సిద్ధ అన్నారు. తెదేపా ఆదేశాల మేరకు సోమవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు సైకో పాలన పోవాలి, జగనాసుర కరపత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా సిద్ధ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసి అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఆరోగ్యంగా ఉండి త్వరగా బెయిల్‌పై విడుదల కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, తెదేపా నాయకులు రామాంజులు, కేవీ రమణ, చెన్నకృష్ణ, చింతకుంట్ల కేశవ, మౌలా, వెంకటస్వామి, కాలా మహేష్, విజయ్‌కుమార్, గాండ్ల రెడ్డప్ప, చాంద్‌బాషా, బుర్రా రమణ, శంకర్‌నారాయణ, నారాయణస్వామి నాయుడు, సుబ్బరాయుడు, రమణారెడ్డి, శామీర్, మధు, నాగేంద్ర, రవి, శ్రీనివాసులు, ఉమాశంకర్, నారాయణ, ప్రతాప్, ఆది, బసవి శ్రీనివాసులు, చంద్ర, తంబళ్ల శివన్న, వవిజయ్‌కుమార్, రెడ్డప్ప, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు

మైదుకూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త

మైదుకూరు పట్టణం కడప రోడ్‌లో గల పెద్ద సాయిబాబా మందిరంలో ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవ ఆహ్వానం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథి రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు దొంతు సుబ్రమణ్యం, వక్త ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ప్రచార ఆంధ్రప్రదేశ్ విజయ ఆదిత్య, మైదుకూరు ఖండ కార్యవాహ పాశం అనిల్ పాల్గొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ప్రచారక్ ఆంధ్ర ప్రదేశ్ విజయ ఆదిత్య మాట్లాడుతూ విజయపు శక్తి పర్వదినంగా మనం ప్రతి సంవత్సరం విజయదశమి వేడుకలు జరుపుకుంటూ అన్నారు.ఒకదీపంతో మరొక దీపం వెలిగించాలి ఇదే ఆర్‌ఎస్‌ఎస్ సంస్థాగత సూత్రం డాక్టర్ హెడ్గేవారు ఎటువంటి ఆర్భాటమూ లేకుండా ఒక్కొక్క వ్యక్తిని కలిసి నచ్చజెప్పే పద్ధతిని అనుసరించారు. ఒక దీపంతో మరొక దీపాన్ని వెలిగించాలనే పద్ధతిని అమలు చేశారు. ఈ పద్ధతిలోనే స్వయంసేవకుల సంఖ్య ఒకటినుండి పదికి, పదినుండి వందకు. వంద నుండి వేయికి ఇలా విస్తరించు కొంటూ ప్రగతిగాంచింది. కార్యక్రమంలో మైదుకూరు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఆదర్శంగా ఎన్‌జీవో కాలనీ అభివృద్ధి

– రూ.15లక్షలతో పూర్తయిన రోడ్లను ప్రారంభించిన మదన్‌మోహన్‌రెడ్డి



రాయచోటి రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త

ఆదర్శంగా ఎన్‌జీవో కాలనీ అభివృద్ధి జరుగుతోందని కౌన్సిలర్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం విజయదశమి నాడు రాయచోటి పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలోని దేవలం వెనకవీధిలో రూ.15లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు ప్రారంభంలో ఎస్‌డీహెచ్‌ఆర్ విద్యా సంస్థల అధినేత హరినాథ్‌రెడ్డితో కలిసి మదన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో గ్రేడ్-1 మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిందన్నారు. 20వ వార్డులోని ఎన్‌జీవో కాలనీలో చైతన్య స్కూలు వద్ద ఇటీవల రూ.35లక్షలతో సీసీ రోడ్లను నిర్మించామన్నారు. మసీదు వీధి నుంచి కొత్తపేట రామాపురం రహదారి వరకు రూ.30లక్షలతో త్వరలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ పాలక వర్గం సహకారంతో 20వ వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానికులు గోవిందరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, అబ్బవరం రఘు, భాస్కర్‌రెడ్డి, పి.సురేంద్రరెడ్డి, అమర్‌నాథరెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, అబ్బవరం నాగేశ్వర, వెంకట రమణ, రెడ్డయ్య, రాజేంద్ర పాల్గొన్నారు.

## అమీన్‌పీర్ దర్గాను దర్శించుకున్న ముస్లిం ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు



కడప వైద్యవిభాగం, అక్టోబరు 24, ప్రభాతవార్త

కడప అమీన్‌పీర్ దర్గాను ముస్లిం ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అమీన్‌పీర్ (పెద్దదర్గా)ను ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు దర్శించుకున్నారు. పెద్ద దర్గాలో ప్రార్థన చేసి దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, జియావుల్ రెహమాన్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తులో ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు అనుసరించాల్సిన వ్యవహారాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచి ముస్లింల అత్యధిక శాతం సీట్లు వచ్చేలా రాజ్యాధికారం దిశగా హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తా మన్నారు. కార్య క్రమంలో జాఫర్, పులిసయ్యద్ ఖలీల్, నూర్, సలావుద్దీన్ (గుంటూరు), కలాం, జాబిద్ ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## జగన్ 'సంహారం' జరిగితేనే రాష్ట్రానికి మరలా భవిష్యత్తు

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు



రాజంపేట అర్బన్, అక్టోబరు 24 ప్రభాతవార్త

చెడుపై మంచికి జరిగిన విజయమే విజయదశమి అని అలాగే రాష్ట్రంలో కూడా జగన్ దుష్ట పరిపాలనకు చరమగీతం పాడితేనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని లేదంటే అంధకారమేనని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి ఆర్‌ఎస్‌రోడ్డులోని తన కార్యాలయం వద్ద సైకో పోవాలి... చంద్రబాబు రావాలి అంటూ జగన్ 'సంహారం' పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్ అరాచక అవినీతి పాలనకు విజయదశమిరోజు ప్రజలు ముగింపు పలికేలా నిర్ణయం తీసుకుని వచ్చే ఎన్నికల్లో దుష్ట పరిపాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్యానాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యంనాయుడు, బండారు బాలయ్య, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు వాణి, మండల ఉపాధ్యక్షుడు సతీష్‌రాజు, టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పోలి శివకుమార్, సూర్యనారాయణ, బ్రాహ్మణపల్లె సుబ్రమణ్యంనాయుడు, తులసి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**జగన్‌రాజును సన్మానించిన తెలుగుదేశం మండల కమిటీ నేతలు**

తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షునిగా జగన్‌మోహన్‌రాజు ఎన్నికైన సందర్భంగా ఆయనను పార్టీ మండల గ్రామీణ కమిటీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి చెన్నకేశవ, మాజీ సర్పంచ్ పత్తిపాటి రవి, గుడారు విష్ణువర్ధన్ చౌదరి, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య, జంపయ్యనాయుడు, మిట్టమీదపల్లె ఎంపిటిసి తనయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఫారసులు మేరకే విధి విధానాలు

– కమిటీ పేరుతో గ్రామానికి శఠగోపం

– గ్రామాల్లో కొనసాగుతున్న తిట్ల పురాణం

ఓబులవారిపల్లె, అక్టోబరు 22, ప్రభాతవార్త

ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఏపీఎండీసీ సంస్థలో కొందరి జోక్యంతో అంతా మా ఇష్టం అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంగా అద్దం పట్టేలా ఇక్కడ పనులు జరుగుతూ ఉంటాయి. ఉద్యోగాల విషయంలోనూ టెండర్ల విషయంలోనూ ముగ్గురాయి సరఫరా, ఇళ్ల పరిహారం, ప్యాకేజీలలోనూ అన్ని వెరసి సిఫార్సులు మేరకే అంతా మా ఇష్టం అన్నట్లు విధివిధానాలు జరుగుతున్నా యంటే ముక్కున వేలేసుకోవాల్సిందే. ఏది ఏమైనా అనర్హులకు అందలం, అర్హులకు మొండి చెయ్యి చూపుతూ మైనర్ బాల బాలికలకు పరిహారంలో, ప్యాకేజీ లలో అన్యాయం జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. మంగం పేట గ్రామస్థులు ఇక్కడ జరుగుతున్న తంతులకు అవాక్కవు తున్నారు. ఏది ఏమైనా మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో నోరు ఉన్న వారికే అన్ని వర్తిస్తూ రెకమండేషన్ల తో పనులు సాగిస్తున్నారన్న విమర్శలు మెండుగానే ఉన్నాయి. గ్రామంలో దాదాపు 20 మంది 20 సంవత్సరాలు పిల్లలు ఉన్న వారికి ప్యాకేజీ లు లేదు. భార్యభర్తలు ఉన్న ప్యాకేజీలు ఉండవు. కానీ కొంత మందికి మాత్రమే అధిక రికమెండేషన్‌లు ఉన్న వారికి అన్నీ అందుతున్నాయని ఆరోపిస్తున్నారు.

## వైభవంగా ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో సోమ వారం వైభవంగా దసరా ఉత్సవాలు ముగిశాయి. ప్రొద్దుటూరు ఈ పేరు చెప్పగానే విశిష్ట చరిత్ర కలిగిన ఆల యాలు ప్రతి ఒక్కరికీ గుర్తుకు వస్తా యి. దాంతో పాటు దసరా పండుగ ఈ పండుగను ప్రొద్దుటూరు పట్టణంలో 10 రోజుల పాటు విశేషంగా నిర్వహిం చడం ఒక ఎత్తైతే... చివరి రోజు శమీ దర్శనం మరో ఎత్తు. విజయదశమి పర్వదినం రోజు ప్రొద్దుటూరులో జరిగే శమీ దర్శనం వీక్షించడానికి ప్రొద్దుటూరు పట్టణ, మండల ప్రజలతో పాటు జిల్లా నలుమూలల నుండి, ప్రక్క జిల్లాల నుండి కూడా ప్రజలు విచ్చేస్తారు. అంత ఘనంగా నిర్వహించడం వలనే ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలలో రెండవ మైసూరుగా ఖ్యాతి గడించింది. ప్రొద్దుటూరు పట్టణం లో దసరా ఉత్సవాలు నిర్వహించే అమ్మవారిశాల, మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం, రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం, రాజరాజేశ్వరీ దేవి ఆలయం, సత్యనారా యణ స్వామి ఆలయం, సాయినాథాలయం, చౌడేశ్వరి దేవి ఆలయం, పెద్దమ్మ ఆలయం, గౌరమ్మ కట్ట, రామలింగేశ్వర స్వామి ఆలయాలలో సోమవారం దసరా పర్వదినం సందర్భంగా విజయలక్ష్మిదేవి అలంకారం నిర్వహిం చారు. అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల అలంకారం నిర్వహించారు. కాగా సాయంత్రం అన్ని దసరా ఉత్సవాలు నిర్వహించే ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లు కొర్రపాడు రోడ్డులోని శమీ వృక్షం వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి, తిరిగి గ్రామోత్సవంగా కొర్రపాడు రోడ్డు, రాజీవ్ సర్కిల్, టిబి రోడ్డు, వైఎంఆర్ కాలనీ, హోమస్పేట, పుట్టపర్తి సర్కిల్, సూపర్ బజార్ రోడ్డు మీదుగా ఆయా దేవాలయాల వరకు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో ఆర్కెస్ట్రా, కేరళ డ్రమ్స్, మేళతాళాలు, బాణసంచా పేలుళ్ల నడుమ సంబరంగా జరిగింది. కాగా రాత్రి విశేషంగా ప్రొద్దుటూరు పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం నుండి వాసవీ మాత తొట్టి మెరవణి పురవీధులలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆలయాల దసరా ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రచయిత బొమ్మిశెట్టికి మల్లి కార్జునియం సంచిక అందజేత



మైదుకూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త

మైదుకూరుకు చెందిన రచయిత, హిస్టోరియన్ బొమ్మి శెట్టి రమేష్ కు కడప రాయలపంతులపల్లె లోని సీనియర్ రచయిత, మాజీ ఏమ్మెల్సీ షేక్ హుస్సేన్ (సత్యాగ్ని) స్వగృహంలో తను రాసిన దివార్, యోగివేమన విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మల్లి కార్జునీయం అభినందన సంచిక పుస్తకాలను మంగళవారం అందజేసారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య పాల్గొన్నారు.

## అబ్బిరెడ్డిస్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



అట్లూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త

అట్లూరు క్రాస్ రోడ్ వద్ద నిర్మిం చిన శ్రీ శ్రీ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి ఉత్సవాలలో ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా స్వామివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలను నిర్వహిం చారు, మంగళవారం శరన్నవ రాత్రి మహోత్సవాలను ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డయ్య సతీమణి మాజీ మండల ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, రిటైర్డ్ విఆర్‌ఓ అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో అబ్బి రెడ్డి స్వామి ఆలయంలో రాత్రి స్వామి ఆలయవిద్యుత్ దీపాలంకరణతో జిగేల్ మని లైటింగ్ తో చూపర్లను ఆకట్టుకొంటోంది. ఉదయం గణపతి పూజతో మొదలు రామ చం ద్ర భజన కార్యక్రమం వరకూ స్వామి వారికి పాత:కాల పూజ. అభిషేకం. చండీ పారాయణం. చండీ హోమం. మహాపూర్ణాహుతి. మహామంగళ హారతి. కుంభా బిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాదాపు 2000కు పైగ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. భజన కార్యక్రమాంతో అట్లూరు క్రాస్ రోడ్ లోని సోమశిల ముప్పు గ్రామాలైన పురవీధులలో ఎల్లమ్మతల్లి అబ్బిరెడ్డి స్వామి ఆలయం నుంచి బాణాసంచి కలుస్తూ కేరళ వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్ర మం నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులను తీర్చు కొని కయా కర్పూరం స్వామి వారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దున్నుతల విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మారారెడ్డి, ఆలయ పూజారి పవన్‌తో పాటు. వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కలదాడిలో ఐదుగురికి గాయాలు



అట్లూరు ప్రభాతవార్త అక్టోబర్ 25

మండలంలోని కమలాకూరు, మన్యవారిపల్లె గ్రామాల్లో మంగళవారం పిచ్చి కుక్కల దాడిలో ఒక చిన్నారితో సహా ఐదు మందికి పిక్కపైన తొడల పైన చేతి వాళ్లను తలభాగాన రక్త గాయాలు చేయడం జరిగిందని రెండు గ్రామాల ప్రజలు అధికారులు పిచ్చి కుక్కలను బంధించాలని తెలియజేశారు

## శివోహం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం




ప్రొద్దుటూరు అక్టోబర్ 24, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో శివోహం అన్నదాన సేవా సంఘం వారు ప్రతి సోమవారం నిర్వహించే అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం ఈ సోమవారం శివోహం కమిటీ కార్యదర్శి కురుకూటి విజయకుమార్, భార్య లక్ష్మీ సుభాషిణి, కుమార్తెలు జాహ్నవి, శ్రీ భవానీ సహకారంతో నిర్వహించామని శివోహం అన్నదాన సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. దాదాపు 800 మంది ప్రజలు అన్న ప్రసాదం స్వీకరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, శివోహం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గజ్జలవాండ్లపల్లెలో మంచినీటి సమస్యపరిష్కారం



కలికిరి, అక్టోబరు 24, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ కొత్త గజ్జలవాండ్లపల్లెలో మంగళవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ కార్యదర్శి గాయత్రిలు మంచినీటి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో పైపులైన్లు మరమ్మతులు కావడంతో మంచినీటి సమస్య తలెత్తింది. గ్రామస్థులు స్థానిక సర్పంచ్ కార్యదర్శి దృష్టికి తేవడంతో స్పందించి పైపులన్లకు మరమ్మతులు చేసి మంచినీటి సమస్య పరిష్కరించారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# టపాసులు విక్రయించడంలో జాగ్రత్తలు పాటించాలి

– సీఐ సురేష్‌కుమార్



కలికిరి, అక్టోబరు 24, ప్రభాతవార్త:

దీపావళి పండగ సందర్భంగా టపాసులు విక్రయించే యజమానులు టపాసులు నిల్వ చేయడంలో, విక్రయించడంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్ యజమానులకు పలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలికిరిలోని పోలీసు స్టేషన్ ఆవరణంలో టపాసులు విక్రయిస్తే యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ టపాసుల గోడౌన్లు ఊరు బయట ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా టపాసులు విక్రయించే స్థలాల వద్ద ఫైర్‌కు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విక్రయించేందుకు ఉన్నతాధికారులతో యజమానులు తప్పనిసరిగా అనుమతి పొందాలన్నారు. టపాసులు విక్రయించడంలో పోలీసు, రెవెన్యూ నిబంధనలు తప్పక పాటించాలని అతిక్రయిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లా,ఏఎస్సై మధుసూదనాచారి, టపాసులు విక్రయించే యజమానులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె అభివృద్ధికి సమిష్టి కృషి చేద్దాం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



తంబళ్లపల్లె, అక్టోబరు 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం ఇప్పటికే తిరుగులేని అభివృద్ధి సాధించిందని మరింత అభివృద్ధి నాయకులు, కార్యకర్తలు మరోమారు సమిష్టి కృషితో కలసి రావాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించిన జగన్ ఎందుకు ఆంధ్రాకు కావాలి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలపాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మైనుద్దీన్, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, వైఎస్ ఎంపీపీలు కోటిరెడ్డి, కరీం, ఎంపీటీసీ సరోజమ్మ, మల్లయ్యకొండ ఛైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ మల్‌రెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి పూజలు



మదనపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

పట్టణంలోని సొసైటి కాలనీ రామాలయం వీధి నుంచి యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి పూజలు ఘనంగా జరిగాయి. కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, వైసిపి నాయకులు సాయిశేఖర్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి తనలోని కామ, క్రోధ, మద, మస్తారా, మోహ,లోభ, స్వార్థ, అన్యాయ, అవమానత, అహంకార అనే దుర్గుణాలను ఈ నవరాత్రుల్లో అమ్మవారికి శరణచోర్జి తనలోని దుర్గాలను తొలగించుటకు ఆద్యాత్మికమైన ఉత్తమమైన మార్గం అన్నారు. విజయదశమి రోజున పూజలు చేయడం విశేషమన్నారు.

# అంబరాన్ని అంటిన దసరా సంబరాలు



రామసముద్రం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

మండలంలోని పలు ఆలయాల్లో దసరా పండగ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. పెద్దకురపల్లె పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో కొండామర్రి వంశీయుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామసముద్రమ మండలం బజారు వీధిలో వెలిసన కన్యకాపరమేశ్వరీ ఆలయం, దుర్గాలమ్మ గుంతలపేటలో వెలసియున్న చౌడేశ్వరీదేవి, తిరుమలరెడ్డిపల్లెలోని మారెమ్మ, బొయకొండ గంగమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండామర్రి వంశీయులు విజయరెడ్డి, మధుసూదనరెడ్డి, చంద్రారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, రైస్‌మిల్ వెంకటరమణారెడ్డి, శివారెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు భక్తాదులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని విస్మరించిన వైకాపా ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే రమేష్



మదనపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. ప్రభుత్వంపై నిరసనగా సోమవారం రాత్రి టిడిపి నాయకులు జగన్ అండ్ కోకి సైకో బుద్ది పోవాలని జగనాసురిడి కరపత్రాలు దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న అరాచక పాలనకు నిరసనగా కరపత్రాలను దహనం చేయడం జరిగిందన్నారు. ఈ రాష్ట్రానికి జగనాసురిడి పీడా పోవాలని విన్నవిస్తూ, సైకో పోవాలి..సైకిల్ రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యశ్విరాజ్, కత్తి లక్ష్మన్న, రఘునాథ్‌నాయుడు, రాటకొండ సోమశేఖర్, జోలిపాలెం భవానిప్రసాద్, పసుపులేటి శ్రీనివాసులు, దాదాపీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు ఆధ్వర్యంలో జగనాసురుని కరపత్రాలను దహనం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



మదనపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

పట్టణంలోని 23వ వార్డు నందు దసరా పండగ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్యకార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ గిరిజాసాయిశేఖర్‌రెడ్డి కార్మికులకు సోమవారం బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య కార్మికులు సేవలు చేశారని అలాంటివారి రుణం తీర్చుకోవాలన్నారు. పట్టణ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికుల పుణ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సాయిశేఖర్‌రెడ్డి, పెయింటర్ హరి, మిలిటిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 29న గుంటూరులో దూదేకుల ముస్లిం సింహగర్జన

దూదేకుల ముస్లిం సంఘం పిలుపు



కురబలకోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న ఆదివారం గుంటూరులో నిర్వహించే సింహగర్జనకు దూదేకుల కులస్థులు అందరూ తరలి రావాలని ఆసంఘం పిలుపునిచ్చింది. ఈనెల 29న ఆదివారం గుంటూరులో మధ్యాహ్నం 3గంటలకు సింహగర్జన సభ ప్రారంభం అవుతుందన్నారు. గుంటూరులోని ఆంధ్ర ముస్లిం కాలేజ్, పొన్నూర్‌రోడ్డులో సభ ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభలో జనాభా దామాక ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సభసభల్లో తగిన ప్రాతినిత్యం కల్పించి అధికారంలో భాగస్వామ్యంపై, మైనార్టీ పదవుల్లో వర్గీకరణ, మా డిమాండ్‌లకు అంగీకరించిన పార్టీకే మద్దతు ఉంటుందన్నారు. వీటిపై పోస్టర్లను విడుదలచేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# షీ సంస్థ ఆధ్వర్యంలో అమత కలశ యాత్ర




పీలేరు, అక్టోబరు 24 ప్రభాతవార్త:

స్థానిక పంచాయతీ ఆఫీసు ఆవరణంలో నెహ్రూ యువ కేంద్ర వారి సూచనలు మేరకు నాదేశం నామట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని షీ సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మీ, న్యాయసలహాదారు రాయలసుధాకర్ రాయలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ సర్పంచి జీనత్‌షఫీ దంపతులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచి మాట్లాడుతూ దసరా శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు పీలేరులో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని దేశభక్తిని చాటే ఎటువంటి కార్యక్రమాలు ఎన్నింటినైనా ప్రోత్సహిస్తామని తెలియజేశారు. పీలేరు ప్రజలు పంచాయతీ వర్కర్సు అలాగే కలికిరి ఇండో టిబెటన్ బెటాలియన్ వై.వీర రెడ్డి వారి సిబ్బంది కార్యక్రమంలో భాగంగా అందరితో కలిసి ర్యాలీ నిర్వహించారు. బాజాపా అధ్యక్షులు రమణ సీనియర్ అడ్వకేట్ చంద్రశేఖర్‌రెడ్డి ఇతర బాజాపా సభ్యులు పాల్గొనగా అందరిచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం పురవీధులలో ఊరేగింపు కొనసాగించారు. డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారు ఈకార్యక్రమాన్ని షీ సంస్థకు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఇప్పుడు సేకరించినటువంటి ఈమట్టి కలశాలను 27వ తారీఖున ఢిల్లీకి కూడా తీసుకువెళ్లడం జరుగుతుందని అక్కడ భారతదేశం నలుమూలల నుంచి ఇచ్చినటువంటి మట్టితో స్థూనం ఏర్పాటు చేసి స్మతి వనాన్ని నిర్మిస్తున్నట్లుగా తెలియజేశారు. ఇంతటి బహత్తర కార్యక్రమంలో మాసంస్థ ప్రాతినిథ్య వహిస్తున్నందుకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యావాదాలు తెలియజేశారు. ఈనెల 27న విజయవాడకు వెళ్లడం జరుగుతుందని విజయవాడలో సీఎం ఢిల్లీకి వెళ్తున్న వారికి జెండా ఊపి సాగనంపుతున్నారని తెలియజేశారు. 29వ తారీకు ఢిల్లీకి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు జ్ఞానం గారి శ్రీధర్, పంచాయతీ కార్మికులు మేస్త్రి ప్రతాప్ షఫీ, షామియానా జువేద్ తదితర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# బుద్దిని కొండలో విజయదశమి వేడుకలు

మదనపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అంకిశెట్టిపల్లె వద్ద ఉన్న బుద్దినికొండపై విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 8గంటల నుండి బుద్ద అంబేద్కర్ సమాజ్ ట్రస్టుసభ్యులు, బౌద్ధాభిమానులు అధిక సంఖ్యలో కొండపై పూజలు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఉపాసక పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో యుద్దాలను జయించి అఖండ భారతాన్ని పాలించిన గొప్ప చక్రవర్తి అశోకడని తెలిపారు. కలియుగ యుద్దంలో విజయం సాధించి ఏడాది పూర్తియిన సందర్భంగా పదిరోజులు పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు స్మామ్రాట్ అశోక్ ప్రకటిచడం జరిగిందన్నారు. దీంతో దేశమంతా విజయదశమి వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బురుజు లక్ష్మీనారాయన, ముని వెంకటప్ప, చాట్లబయన్న, నీరుగట్టురమణ, ముత్యాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యానాదిసేవా సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు

కేవి.పల్లె, అక్టోబరు 24 ప్రభాతవార్త:



శ్రీవెన్నెల కంటి రాఘవయ్య గిరిజన యానాది ఆశయ సాధన సమితి అను బంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవాసంఘం వ్యవస్థాపకులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సోమవారం అన్నమయ్యజిల్లా పీలేరు నియోజకవర్గం కేవి.పల్లె మండలం కంభిరెడ్డిగారిపల్లె ఎస్టీ కాలనీలో గిరిజన యానాదుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం 30 మంది సభ్యులతో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా పులి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు మరియు మీడియా సమన్వయకర్తగా జానం గంగిరెడ్డి, సలహాదారులుగా తుపాకుల హరిప్రసాద్, చౌటూరి కష్ణమూర్తి కార్యనిర్వాహక అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాసులు, కన్వీనర్‌గా మద్దాలి ఇశ్రాయేలు, యూత్ అధ్యక్షులుగా చుక్కలపాటి ఆదినారాయణ, ముఖ్య కార్యదర్శిగా ఏలూరి శ్రీనివాసులు కోశాధికారిగా టేకుమంద రెడ్డెప్ప, ఉపాధ్యక్షులుగా కంభాల ఈశ్వరయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా చేవూరి పద్మ, మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా బాదూరి సావిత్రమ్మ, ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈసందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు ఆశయ సాధన కోసం కషిచేస్తూ గిరిజన యానాదులను ఏకతాటిపై తెస్తూ గిరిజన యానాదుల అభివద్దే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. త్వరలో గ్రామ స్థాయి నుంచి సంఘం బలోపేతం చేసి జిల్లా కమిటీలు కూడా వేయడం జరుగుతుందని అన్నారు. పై కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి గిరిజన యానాది నాయకులు పాల్గొన్నారు.

# ఊంజలసేవతో ముగిసిన దసరా ఉత్సవాలు

పీలేరు, అక్టోబరు 24ప్రభాతవార్త:



స్థానిక శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయంలో దేవీనవరాత్రులు సందర్భంగా అమ్మవారిని మహిషాషుర అలంకరణలో ఆలయ అర్చకులు కష్ణస్వామి, ఆంజినేయులు అమ్మవారిని అలంకరించి అభిషేకాలు, అర్చనలు చేసి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం ఆలయంలో కుంకుమార్చన, ఊంజలసేవ నిర్వహించారు. మంగళవారం అమ్మవారిని రాజరాజేశ్వరిదేవి అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నవరాత్రులు ముగింపు సందర్భంగా భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులైనారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ ఛైర్మన్ మాధవరం భాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి రవీంద్రరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపినీ చేశారు.కార్యక్రమంలోఆలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మవారి చీరలు పంపిణీ



పీలేరు,అక్టోబరు 24 ప్రభాతవార్త:

మండలంలోని తలపుల పంచాయతీలో వెలసిన శ్రీఉలవల గంగమ్మ ఆలయంలో అమ్మవారి చీరలను ఆలయ ఛైర్మన్ వెంకటరమణనాయుడు, మల్లికార్జున నాయుడు, సాగర్ రెడ్డిలు పంపిణీ చేశారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విజయదశమి పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అలంకరణ నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. గత ఒక సంవత్సరం పాటు భక్తులకు అమ్మవారికి ఇచ్చిన సుమారు 600 చీరలను మహిళలకు ఉచితంగా పంపినీ చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు.

# వైభవంగా చౌడేశ్వరిదేవి గ్రామోత్సవం

కేవి.పల్లె, అక్టోబరు 24 ప్రభాతవార్త:

మండలంలోని యంవి.పల్లె పంచాయతీ జాండ్రపేటలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి అలంకరించిన చాందినీ బండిలో ఉంచి డప్పువాయిద్యాలు, మేళతాళాలతో చెక్క భజనలు కోలాటాలతో బాణా సంచా పేల్చుతూ గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటిముందు అమ్మవారికి భక్తులు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు. ఈకార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామస్తుల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

# ఘనంగా మిలాదేషరీఫ్



పెద్దమండ్యం అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలో గత వారంరోజులుగా మహమ్మద్‌ప్రవక్త గౌసేఆజం దస్తగీర్‌రహమ తుల్లాఅలైహివస్లలం వారిజన్మదినంను పురస్కరించుకుని పెద్దమండ్యంలోని మాసాబీబిదర్గావద్ద రాత్రివేళల్లో వారియొక్క జీవితచరిత్రను పఠనంచేస్తూవాటి అర్థాలను వివరిస్తున్నారు.అబ్దుల్‌ఖాదర్ జిలానీరహమతుల్లా అలైహి దీన్‌కోసం పడినకష్టాలు చేసినసేవలు వర్ణనాతీతం.ముస్లీం ఆచరించాల్సిన పద్దతులునమాజ్‌తరీఖా,గురించి ఇమామ్‌లు క్షుణ్ణంగా చదివివినిపించారు.అల్లాఆచరణలను ప్రతిఒక్కరూ అచరించిన వారిపైఅల్లాదువాతో అనుగ్రహించేవారికి స్వర్గంప్రాప్తిస్తుందన్నారు.మనవిరోదులనుసైతం ప్రేమించాలని వారికష్టాలను గుర్తించిసహాయంచేసేవాడిని అల్లాగుర్తిస్తాడన్నారు.అనంతరం చదివింపులుగావించి ప్రసాదాలను పంచిపెట్టారు.11రోజులతరువాత వారిపేరుపై గ్రామపెద్దలు మైనార్టీకమిటిసభ్యులు గ్రామంలో అందరికి ఉచితభోజనాలను శుక్రవారం మద్యాహ్నం ఏర్పాటు చేయడం జరుగుతుందని అందరూఅహ్వానితులేనని తెలిపారు.

# గోపవరం ఉపాధ్యాయునికి సూపర్ సింగర్ అవార్డు



గోపవరం,అక్టోబర్ 24 ప్రభాతవార్త;

మండలంలో ఆగ్లబోదకుడిగా పని చేస్తూన్న ఓబుల్‌పతికి సూపర్ సింగర్ అవార్డు లబించడం పట్లా ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తూన్నారు.నెల్లూరు టౌన్ హాలు నందు పినాకిని వెల్ఫేర్ వారు పాటల పోటీలను నిర్వహించారు.ఈ నెల 23న నిర్వహించిన కార్యక్రమంలో బావనారాయణ నగర్‌లో పనిచేస్తూన్న ఓబులపతి పాల్గని అవార్డును గెలుపొందారు.సూపర్ సింగర్ అవార్డును అందుకొన్న ఆయనను అక్కడి ఎంపి అదాల ప్రభాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కర్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ద్వారకనాద్,నగర మేయర్ స్రవంతి, సంస్థ అధ్యక్షులు మురళీమోహనరాజు,ముస్లింఅధ్యక్షులు షేక్‌షబ్బీర్ పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి బలిజసంఘం ఆర్థిక సహాయం



బద్వేలు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

పట్టణంలోని కోటవీధికి చెందిన తుడిమెళ్ల సుబ్బమ్మ అనే మహిళ క్యాన్సర్‌తో బాధపడుతోంది. వారి కుటుంబం ఆసుపత్రిలో చూపించుకునే ఆర్థిక స్థోమత లేక బలిజసంఘాన్ని ఆశ్రయించింది. ఈ విషయాన్ని బలిజసంఘం పెద్దలు మెసెజ్ ద్వారా గ్రూపులలో సుబ్బమ్మ గురించి తెలిపారు. అనేకమంది బలిజసంఘం పెద్దలు స్పందించి 70 వేలు రూపాయలు సంఘానికి అందజేశారు. అనంతరం బలిజ సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొర్రపాటి సురేంద్ర, ఉపాధ్యక్షులు కొంకుల రమణ, కోటవీధి వార్డు ఇన్‌చార్జి బిజ్జం రమణయ్య, కొంకుల రాంబాబు, నానబాల వెంకటేశ్వర్లు, సింగంశెట్టి వెంకటసుబ్బయ్యలు వచ్చిన నగదును సుబ్బమ్మ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ సుబ్బమ్మ పేగు క్యాన్సర్‌తో బాధపడుతోందని ఆసుపత్రిలో చూపించుకునే స్థోమత లేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని తెలుసుకుని గ్రూపులోని సభ్యులకు సమాచారం చేరవేశామన్నారు. వీరి ద్వారా ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి సహాయం అందించారని వారు తెలిపారు. వచ్చిన డబ్బును వారి కుమారుడు వెంకటసుబ్బయ్యకు ఇవ్వడం జరిగిందన్నారు. బలిజ సంఘంలో పేదలకు ఆర్థిక సహాయం కావాలంటే వెంటనే బలిజ సంఘం పెద్దలు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా శమిపూజ

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా ఉదయం నుంచి బ్రహ్మంగారికి అలంకారంతో చేసిన పూజలలో గ్రామాలనుంచి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. మంగళవారం బ్రహ్మంగారికి పూర్వపు మఠాధిపతి కుమారులైన వేంకటాద్రి స్వామి, వీరబ్రద్రయ్య స్వామి, దత్తాత్రేయ, వీరంబొట్లయ్య, గోవింద స్వాములు పూజలు చేసి బ్రహ్మంగారిని, గోవిందమాంబను పల్లకిలో శమిపూజకు వివిధ కళాకారుల చే కోలాటాలు, ఆటపాటలతో శమిపూజ వైభవంగా నిర్వహించామని ఆలయ పిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యాచారి తెలిపారు. అలాగే జగన్మాత ఈశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి పీఠాధిపతి వీరశివకుమార్ స్వామి పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని, వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శమీ పూజ అనంతరం భక్తులు జమ్మిచెట్టు ఆకులను తీసుకుని భక్తిని చాటుకున్నారు.

# ప్రముఖ ఆధ్యాత్మిక ధార్మిక పర్యాటక కేంద్రం బండి నరవ

–ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి

పోరుమామిళ్ల, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

పోరుమామిళ్ల నుంచి టేకూరు పేటకు పోవు దారిలో ఉన్నటువంటి బండి నరవ దేవాలయాల ప్రదేశంలో పెద్ద ఎత్తున దేవాలయాలు నిర్మించాలని సంకల్పించి అందులో భాగంగా వసతి భవనాల సముదాయాన్ని ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి బుధవారం ప్రారంభించడం జరిగింది. అనంతరం దేవాలయ కమిటి అధ్యక్షులు పంగా గురివిరెడ్డి మాట్లాడుతూ బండి నరవను జిల్లాలోనే ప్రముఖ క్షేత్రంగా తీర్చిదిద్దుతామని దేవాలయాల అభివద్దిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మాట్లాడుతూ వసుదైక కుటుంబం అంటే ప్రపంచంలోని అన్ని దేశాలు కలిసి ఒకే దేశంగా ఉండడమేనని, అనేక సందర్బాల్లో ప్రపంచంలోని అన్ని దేవాల నుంచి వచ్చిన వారిని అన్ని మతాల వారిని భారతదేశం అక్కున చేర్చుకుందని, సర్వేజనా సుఖినో భవంతు అన్న నానుడి దేవాలయాల కేంద్రంగా ప్రపంచానికి అందిన ఒక గొప్ప వరమని అన్నారు. మన సనాతన ధర్మంఅనేక వేల సంవత్సరాల నుంచి మన దేవాలయల కేంద్రంగా విరాజిల్లిందని అన్నారు. మన ధర్మానికి నష్టం జరిగినపుడు ప్రతి హిందువు ఐక్యంగా ఉండి ధర్మపరిర క్షణకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ దేవాలయాల అభివృద్దిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యరెడ్డి, సర్పంచ్‌లు కల్లూరు రమణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కమిటి సభ్యులు 108 శివలింగముల దాతలు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాముడు

చిన్నమండెం, అక్టోబర్ 24(ప్రభాతవార్త):



మండలంలోని పడమటికోన గ్రామం తొగటపల్లెలో వెలసియున్న శ్రీ చౌడేశ్వరీతల్లికి దసరా మహోత్సవం సందర్భంగా రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాంప్రసాద్‌రెడ్డి గ్రామదేవత చౌడేశ్వరీ తల్లికి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో సిరి సంపదలతో జీవించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట పలువురు గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారి కన్యకా పరమేశ్వరి గ్రామోత్సవం



దువ్వూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని స్థానిక అమ్మవారిశాలలో సోమ, మంగళవారాల్లో వైభవంగా గ్రామోత్సవం, శమీ దర్శనం, పవలింపు సేవ, వసంతోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం అమ్మవారు షమీ దర్శనం కోసం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రాత్రి 10 గంటలకు అంగరంగ వైభవంగా గ్రామోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మవారి తొట్టిమెరవణి విద్యుత్తు దీపాలు, పూలమాలలతో వైభవంగా నిర్వహించారు. తెనాలి బబ్యాండ్‌సెట్, పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఆర్యవైశ్య సభ్యుల ఆధ్వర్యంలో వసంతోత్సవం నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి పవలింపు సేవ నిర్వహించారు. రెండు రోజుల పాటు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలన్నీ దువ్వూరు ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి, వాసవీ క్లబ్ ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించినట్లు సంఘం అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య, వీవీ స్వామి, రవీంద్రనాథ్ తదితరులు తెలిపారు.

# విజయదుర్గ అలంకారంలో సర్వమంగళాదేవి అమ్మవారు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 24, ప్రభాతవార్త:



దసరా మహోత్సవ నవరాత్రులలో భాగంగా విజయదుర్గా అలంకారంలో సర్వమంగళాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు కేసరి స్వామి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యుడు, నాయక్, సుధాకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, సుదర్శన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశం చేస్తోంది రావణాసుర దహనం

మనం చేద్దాం జగనాసుర దహనం

– సైకో పోవాలి నిరసనలో పాల్గొన్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి, అక్టోబరు 24, ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ భారతదేశం ప్రజలు చేస్తోంది రావణాసుర దహనమని మనం చేద్దాం జగనాసుర దహనం అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడు పీడ పోవాలని నినదిద్దాం అంటూ నారా లోకేష్ పిలుపు మేరకు నిమిషాల మధ్యలో వీధుల్లోకి వచ్చి సైకో పోవాలి.. అని రాసి ఉన్న పత్రాలను చింపి వెదజల్లారు. సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయానికి సూచికగా ఈ దసరా పండగను జరుపుకుందాం కార్యక్రమంలో మండిపల్లి రాముడన్న మాట్లాడుతూ మనం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్నామా లేక రాజారెడ్డి రాజ్యంలో ఉన్నామా అని ప్రశ్నించారు. కనీసం రోడ్లపైన సైకిల్ తొక్కడానికి కూడా వీలులేకుండా చేస్తున్నారన్నారు. ఈ సైకో పోవాలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండిపల్లి అనుచరులు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మసీదులు, మదరసాల అభివృద్ధికి కృషి



రాయచోటి రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:

ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిల సహకారంతో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదు, మదరసాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నమయ్య జిల్లా వైకాపా విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం న్యూ సీమ హోటల్ వెనక భాగంలో ఉన్న మక్తాబ్ ఈ ఇమ్లాదుల్ ఖురాన్ మే మదరసా ను మంగళవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదులు, మదరసాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన వంతుగా రూ.30వేలు నగదు విరాళం ప్రకటించడం జరిగింది. మదరసా పర్యవేక్షకుడు సయ్యద్ ఫర్హాన్ మాట్లాడుతూ బేపారి మహమ్మద్ ఖాన్‌కు ఆ అల్లా దీవెనలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన కుటుంబ సభ్యులకు పుష్కలంగా అల్లా దీవెనలు కలుగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మహమ్మద్ అలలీ, కొత్తపల్లి ఇంతియాజ్, ఫరహాన్ తదితరులు పాల్గొన్నారు.

# విలువిద్య ప్రాచీనమైన విద్య

వేంపల్లె, అక్టోబరు 24, ప్రభాతవార్త :



ప్రజా జీవితంలో భాగమైన విలువిద్య అతి ప్రాచీనమైన విద్య అని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలోని జడ్పీ క్రీడామైదానంలో విలువిద్య పోటీల నిర్వహణపై ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం విలువిద్యను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిమానవుడు ఆత్మరక్షణ, ఆహార సంపాదన కోసం విలువిద్యను ఉపయోగించేవారన్నారు. ఆధునిక మానవుడు విలువిద్యను ఒక క్రీడగా, కళగా చూస్తున్నారని తెలిపారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విలువిద్య ద్వారా ఆంగ్లేయులను ముప్పతిప్పలు పెట్టారని తెలిపారు. వేంపల్లెలో విలువిద్య ఆటల పోటీలు నిర్వహించడం హర్షనీయమని తులసిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విజయదశమి వేడుకలు

శ్రీ ధనలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు

మదనపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త :



పట్టణంలో సోమ, మంగళ వారాల్లో విజయదశమి వేడుకలు వైభవంగా జరిగాయి. రెండు రోజులు పాటు వార్డుల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. అదే విధంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీధనలక్ష్మి అలంకరణలో పూజలు అందుకొన్నారు. దసరా మహోత్సవ సందర్భంగా 9రోజులు పాటు అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓంప్రకాష్, ఉపాధ్యక్షులు దేవతాసతీష్, కోశాధికారి గిరిధర్, నవీన్, క్రిష్ణమూర్తి, ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో వైభవంగా పూజలు జరిగాయి. ఉభయ దారులుగా న్యాయవాదులు, పెట్రోల్‌బంకు యజమానులు, జ్యోతిస్టోర్స్ ఉభయదారులుగా వ్యవహరించారు. సొసైటి కాలనీలో దుర్గాదేవి పూజల్లో సర్పంచ్ పసుపులేటి చలపతి పాల్గొని పూజలు నిర్వహించారు. నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీ ఆలయంలో వైభవంగా పూజలు జరిగాయి. దుర్గాదేవి పూజల్లో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ఎస్ఎ.మస్తాన్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# పులివెందులలో ముగిసిన దేవి శరన్నవరాత్రి వేడుకలు



పులివెందుల రూరల్, అక్టోబరు 24, ప్రభాతవార్త :

పులివెందులలో దేవి శరన్నవరాత్రి వేడుకలు మంగళవారంతో ముగిశాయి. అమ్మవారిశాల, అంకాలమ్మ, వేంకటేశ్వరస్వామి, గాయత్రిదేవి, చౌడమ్మ, సాయినాథుని ఆలయాల్లో సోమవారం దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేళ, తాళాల నడుమ ఉత్సవమూర్తులను పట్టణ పురవీధులలో ఊరేగించారు. మంగళవారం ఆర్యవైశ్యులు వసంతోత్సవం నిర్వహించారు. రాత్రి అమ్మవారిశాలలో పవళింపుసేవ నిర్వహించారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక



పులివెందుల, అక్టోబరు 24, ప్రభాతవార్త :

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పర్వదినం జరుపుకుంటారని పులివెందుల అర్బన్ సీఐ రాజు అన్నారు. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పురోహితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్టేషన్‌లో ఆయుధపూజ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో చెడు తాండవించేటప్పుడు ప్రజలను చెడు నుండి విముక్తి చేసేందుకు అమ్మవారు దుర్గా అవతారంలో వచ్చి చెడును నాశనం చేసినందుకు ప్రతీకగా విజయదశమి జరుపుకుంటామన్నారు. అదే స్పూర్తితో పోలీసుల విధుల్లో కూడా ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా విజయం దిశగా అడుగులు పడాలని, అమ్మవారిని వేడుకుంటూ పూజలు నిర్వహించారు. ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ రాజు, ఎస్సై హుసేన్, ఏఎస్సై చంద్రశేఖర్, నిఘా విభాగం ఇన్‌ఛార్జి రాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దసరా మహోత్సవం



గాలివీడు, అక్టోబర్ 24(ప్రభాతవార్త):

మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలలో ఉన్న అమ్మవారి ఆలయాల యందు దసరా మహోత్సవాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా అమ్మవార్లకు అభిషేకాలు, నైవేద్యాలు వంటి పూజా కార్యక్రమాలను వేదపండితులచే నిర్వహించారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని కుషావతీనదీ తీరాన బలిజపల్లి, నడింపల్లి మధ్య వెలసిన శ్రీ అసర్ల గంగమ్మ వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. గుండ్లచెరువు పంచాయతీ పశువులవాండ్లపల్లికి సమీపంలోని దుర్గామాత వివిధ అలంకారాలలో, రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహకులు ప్రమోదస్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రతిరోజు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూలివీడు పంచాయతీ నాగూరువాండ్లపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో కూడా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం పూట అభిషేకాలు సాయంత్రం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాతను ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాన్ని కన్నులవిందుగా నిర్వహించారు. అమ్మవారి ఎదుట కళాకారులు నిర్వహించిన వివిధ రకాల నృత్యాలు రావణాసురుని వధ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. నక్కలవాండ్లపల్లెకు మెర్లచెరువులో అమ్మవారికి చక్రస్నానం చేయడంతో ఉత్సవం ముగిసింది.

# అట్టహాసంగా ముగిసిన దసరా సంబరాలు



పులివెందుల, అక్టోబరు 24, ప్రభాతవార్త :

పులివెందులలోని శిల్పారామంలో దసరా సంబరాలు మంగళవారంతో అట్టహాసంగా ముగిసినట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం యువరాజా డ్యాన్సింగ్ స్కూల్ శిష్య బృందంచే జానపదం, వెస్ట్రన్ ప్రదర్శనలు నిర్వహించారు. పలు పాటలకు చిన్నారులు డ్యాన్సులు వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు యువకిషోర్, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీవెంకటరమణస్వామి కళ్యాణ మహోత్సవం



గాలివీడు, అక్టోబర్ 24(ప్రభాతవార్త):

మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటరమణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటరమణస్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ నిర్వాహకులు కీ.శే.వెంకటసిద్దయ్య, రెడ్డమ్మ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో కడివెళ్ల రాంప్రసాద్ శర్మ పర్యవేక్షణలో వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి రూ.2 లక్షల విలువ చేసే బంగారు ఆభరణంను గాలివీడు ఉపసర్పంచ్ తంగాల వెంకటరత్నం బహూకరించారు. స్వామి వారికి పట్టువస్త్రాలను స్థానికులు తమటం వెంకటరమణ రెడ్డి(ఉపాధ్యాయుడు) కుటుంబసభ్యులు వచ్చిన భక్తులకు కార్యక్రమ దాత శెట్టి పాపయ్య అన్నప్రసాద కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో తంగాల పెద్దవెంకటరమణ సోదరులు ఉపసర్పంచ తంగాల వెంకటరత్నం, భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన దసరా ఉత్సవాలు

గోపవరం, అక్టోబర్ 24 ప్రభాతవార్త;



మండలంలోని అన్ని గ్రామాలలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. నియమ నిష్టలతో రాజరాజేశ్వర అమ్మవారికి నవరాత్రుల పూజలను నిర్వహించారు. ఈ ఏడాది ప్రతి గ్రామంలో ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి పారవశ్యంతో అమ్మ వారికి పూజలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో బాగంగా శ్రీ సిద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను అందచేయడం జరిగింది, ఆలయ నిర్వాహకులు సిద్దేశ్వరప్రసాదు ధర్మపత్ని రాగసుదాల ఆద్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అదిక శాతం శ్రీ సిద్దమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొని తరించారు. కోన్ని ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గత ఏడాదికంటే ఈ ఏడాది అత్యంత వైభవంగా ఉత్సవాలు ముగిసాయి.

# తెదేపాలో చేరిన 50 కుటుంబాలు



కడప వైద్యవిభాగం, అక్టోబరు 24, ప్రభాతవార్త

కడప నగరం 5వ డివిజన్ అశోక్‌నగర్ వాసులు 50 కుటుంబాలు టీడీపీ తతీర్థం పుచ్చుకున్నారు. తెదేపా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి, కడప అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిరెడ్డప్పగారి మాధవి సౌజన్యంలో 5వ డివిజన్ ఇన్‌ఛార్జి కె.సురేష్ బాబు, 5వ డివిజన్ నాయకులు బోనం సిలాస్ ఆధ్వర్యంలో మంగళవారం అశోక్‌నగర్ వాసులు 50 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, మాధవి మాట్లాడుతూ తెదేపా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, జిలానీ బాషా, మాజీ సర్పంచ్ పాత కడప కృష్ణారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, వాణి, వాణిజ్య విభాగం రవిశంకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, 5వ డివిజన్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



బద్వేలు అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాకలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ లతో పాటు పలువురు వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటి అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజతోపాటు పలువురు కమిటి సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి వాసవిమాత సన్నిధిలో పూజలు నిర్వహించి పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ ప్రజలందరూ అమ్మవారి కరుణ కటాక్షాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలు బద్వేలు పట్టణంలో వైభవంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అడా చేర్మన్ గురుమోహన్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, బద్వేలు తహశీల్దారు మదుసూధన్‌రెడ్డి, బద్వేలు రూరల్ సీఐ సుదర్శన్ ప్రసాద్, కడప కార్పోరేషన్ చైర్మన్ ప్రవీణ్ చంద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణతోపాటు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ సభ్యులను సత్కరించిన యువజన సంఘం



బద్వేలు అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

మహాలక్ష్మిదేవి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలయ కమిటి అధ్యక్షులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవి ఎన్. ప్రసాద్‌ను యువజన సంఘం అధ్యక్షులు గుబ్బా వెంకటసుబ్బయ్య, సెక్రటరీ పైడిమర్రి సురేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర, చిందుకూరి శివకుమార్, ట్రజరర్ రాజేష్, జాయింట్ సెక్రటరీలు సుబ్బరాజ, పవన్‌లతో పాటు పలువురు కమిటి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పీవీఎన్ ప్రసాద్‌ను శాలువా పూలమాలలతో సత్కరించారు. అలాగే మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణ, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా, పూలమాలలతో సత్కరించారు.

## వాసవిఅపార్ట్‌మెంటులో దసరా వేడుకలు:

విజయదశమిని పురస్కరించుకుని వాసవి అపార్ట్‌మెంటులో పలువురు మహిళలు, పురుషులు, చిన్నారులు కలిసి దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకుని సాంస్కతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో పీవీఎన్. ప్రసాద్, తుమ్మలపెంట సురేష్‌బాబు, జొన్నలగడ్డ అనిల్‌కుమార్, హరిరామ్‌కుమార్‌లతో పాటు పత్తి నాగేంద్రప్రసాద్, మురళి, సుధాకర్, బెస్తమళ్ల సుబ్బారావు అపార్ట్‌మెంటులో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

# వైభవంగా వాసవిమాత గ్రామోత్సవం

–అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

– అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు



బద్వేలు అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి అధికశాతంలో రుసుము వేసిన పలువురు దాతలను అమ్మవారి సన్నిధిలో ఆలయ మర్యాదలతో శాలువ, పూలమాల వేసి అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి గ్రామోత్సవం కార్యక్రమాన్ని వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో పలువురు భక్తులు వాసవిమాత అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. మంగళవారం సాయంకాలం వాసవిమాత వసంతోత్సవంలో, గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం కులమతాలకు అతీతంగా భారీ స్థాయిలో వాసవిమాత అమ్మవారిని భక్తి,శ్రద్ధలతో దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ , ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్‌బాబు, వైభవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కమిటి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి అమ్మవారిని దర్శించుకునేందుకు పలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సంఘం, మహిళా మండలి తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మా అజెండా : వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త

అభివృద్ధే మా అజెండా అని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన ఎంపిటిసిలు, సర్పంచ్‌లతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రైల్వేకోడూరు మండలాన్ని ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాలకు అనుగుణంగా మండలాన్ని అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రతిఒక్క సర్పంచ్, ఎంపిటిసిలు వారికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుని వారి వారి పంచాయతిలకు అభివృద్ధి జరిగే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైద్యసిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, శ్రీరామ్‌వినోద్, ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, దార్ల చంద్రశేఖర్, ఎంపిటిసిలు, సంబంధిత మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో వైభవంగా దసరా వేడుకలు

తంబళ్లపల్లె, అక్టోబరు 24, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో దసరా వేడుకలు ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె మల్లయ్యకొండలో భ్రమరాంబికాదేవికి వందలాది మంది మహిళలు ఉపవాస దీక్షతో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలతో మాత ఆలయం వెలుగు మల్లమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కోసువారిపల్లె ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, కుక్కరాజుపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం తదితర ఆలయాల్లో దుర్గామాత పూజలతో పలువురు ప్రభుత్వ కార్యాలయాల్లో, ంరైతులు, కార్మికులు తమ వ్యవసాయ పనిముట్లు వాహనాలకు పూజలు ఐనిర్వహించి దసరా, విజయదశమి వేడుకలు నిర్వహించుకోవడం విశేషం.

# చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయం



రామాపురం, అక్టోబరు 24, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం అన్యాయమని రామాపురం మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి 7 గంటలకు సైకో పోవాలి సైకిల్ రావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా చిట్వేలి టిడిపి నాయకుల నిరసన



చిట్వేలి, అక్టోబరు 24 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నారా లోకేష్ పిలుపుతో వియదశమి పర్వదినాన మంగళవారం చిట్వేలి మండల పరిధిలోని సి.కందులవారిపల్లెలో బాలు రామాంజనేయులు, కాకర్ల లారీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నిరసన చేస్తూ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే విజయదశమికి రాష్ట్రమంతా చంద్రన్న వెలుగులు ప్రకాశించాలని, నియంత పాలన నశించాలని వారు తెలిపారు. సైకో పోవాలి అన న్న ప్రతులను అందరికీ పంచి తదుపరి దహనం చేశారు. కార్యమ్రంలో తెలుగుదేశం నాయకులు, బాలురెడ్డయ్య, కాకర్ల నాగార్జున, కాకర్ల కోటేశ్వరరావు, కట్టా జయకృష్ణ, ప్రణయ్, ప్రభాకర్ పెద్దఎత్తున గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.